# యోహాను
# వ్రాసిన మూడవ లేఖ

1 నా ప్రియ మిత్రుడైన గాయునకు,
పెద్దనైన నాకు నీపట్ల నిజమైన ప్రేమ ఉంది.
2 ప్రియ మిత్రమా! నీ ఆత్మ క్షేమంగా ఉన్నట్లు నీవు ఆరోగ్యంగా
ఉండాలని, నీ జీవితం చక్కటి మార్గాల్లో నడవాలని ప్రార్థిస్తున్నాను.
3 కొందరు సోదరులు వచ్చి నీలో ఉన్న సత్యాన్ని గురించి చెప్పారు.
నీవేవిధంగా సత్యాన్ని అనుసరిస్తున్నావో చెప్పారు. అది విని నాకు
చాలా ఆనందం కలిగింది. 4 నా పిల్లలు సత్యాన్ని అనుసరిస్తూ ఏ
విధంగా జీవిస్తున్నారో తెలుసుకోవటంకన్నా మించిన ఆనందం నాకు
మరొకటి లేదు.
5 ప్రియ మిత్రమా! ఆ సోదరులు నీకు పరాయి వాళ్ళయినా
వాళ్ళకోసం నీవు చేస్తున్నది విశ్వాసంతో చేస్తున్నావు. 6-7 నీ ప్రేమను
గురించి వాళ్ళు సంఘానికి చెప్పారు. వాళ్ళు క్రైస్తవులు కాని
వాళ్ళనుండి సహాయం కోరక క్రీస్తు పేరు కోసం బయలుదేరారు. నీవు
దేవునికి నచ్చే విధంగా వాళ్ళను సాగనంపి మంచి పని చేసావు.
8 సత్యం కోసం మనం కలిసి పని చెయ్యాలంటే, అలాంటివాళ్ళను
ఆదరించాలి.
9 నేను సంఘానికి వ్రాసాను. కాని దియొత్రెఫే తనకు ప్రాముఖ్యత
కావాలని కోరుకుంటున్నాడు కనుక, మనకు సుస్వాగతం చెప్పలేదు.
10 దానితో తృప్తి పడక సోదరులకు సుస్వాగతం చెప్పటానికి
అంగీకరించటం లేదు. పైగా సుస్వాగతం చెప్పే వాళ్ళను అడ్డగిస్తూ
వాళ్ళను సంఘంనుండి బహిష్కరిస్తున్నాడు. అందువల్ల నేను వస్తే
అతడు మనల్ని గురించి ద్వేషంతో ఎందుకు మాట్లాడుతున్నాడో
కనుక్కుంటాను.

11 ప్రియ స్నేహితుడా! చెడుననుసరించటం మాని మంచిని
అనుసరించు. మంచి చేసిన వాణ్ణి దేవుడు తనవానిగా పరిగణిస్తాడు.
చెడు చేసిన వాడెవ్వడు దేవుణ్ణి ఎరుగడు.
12 దేమేత్రిని గురించి అందరూ సదాభిప్రాయంతో
మాట్లాడుకొంటారు. సత్యమే అతణ్ణి గురించి సదాభిప్రాయము
కలిగిస్తుంది. మేము కూడా అతణ్ణి గురించి సదాభిప్రాయంతో
మాట్లాడుకుంటున్నాము. మేము చెపుతున్నది నిజమని నీకు
తెలుసు.
13 నేను నీకు వ్రాయవలసినవి ఎన్నో ఉన్నాయి. కాని
సిరాతో కలంతో వ్రాయాలని అనిపించటం లేదు. 14 నేను నిన్ను
త్వరలోనే చూడగలనని ఆశిస్తున్నాను. అప్పుడు ముఖాముఖిగా
మాట్లాడుకుందాము. 15 నీకు శాంతి కలుగుగాక! ఇక్కడి స్నేహితులు
తమ అభివందనాలు తెలుపుతున్నారు. అక్కడి స్నేహితుల్ని
ఒక్కొక్కరిని పేరుతో పిలిచి అభివందనాలు తెలుపు.

# హోలీ బైబిల్

## The Holy Bible, Easy Reading Version, in the Telugu language of India

copyright © 1992-2010 World Bible Translation Center

Language: తెలుగు (Telugu)

Translation by: World Bible Translaton Center

License Agreement for Bible Texts World Bible Translation Center Last Updated: September 21, 2006 Copyright © 2006 by World Bible Translation Center All rights reserved. These Scriptures: • Are copyrighted by World Bible Translation Center. • Are not public domain. • May not be altered or modified in any form. • May not be sold or offered for sale in any form. • May not be used for commercial purposes (including, but not limited to, use in advertising or Web banners used for the purpose of selling online add space). • May be distributed without modification in electronic form for non-commercial use. However, they may not be hosted on any kind of server (including a Web or ftp server) without written permission. A copy of this license (without modification) must also be included. • May be quoted for any purpose, up to 1,000 verses, without written permission. However, the extent of quotation must not comprise a complete book nor should it amount to more than 50% of the work in which it is quoted. A copyright notice must appear on the title or copyright page using this pattern: "Taken from the HOLY BIBLE: EASY-TO-READ VERSIONTM © 2006 by World Bible Translation Center, Inc. and used by permission." If the text quoted is from one of WBTC's non-English versions, the printed title of the actual text quoted will be substituted for "HOLY BIBLE: EASY-TO-READ VERSIONTM." The copyright notice must appear in English or be translated into another language. When quotations from WBTC's text are used in non-saleable media, such as church bulletins, orders of service, posters, transparencies or similar media, a complete copyright notice is not required, but the initials of the version (such as "ERV" for the Easy-to-Read VersionTM in English) must appear at the end of each quotation. Any use of these Scriptures other than those listed above is prohibited. For additional rights and permission for usage, such as the use of WBTC's text on a Web site, or for clarification of any of the above, please contact World Bible Translation Center in writing or by email at distribution@wbtc.com. World Bible Translation Center P.O. Box 820648 Fort Worth, Texas 76182, USA Telephone: 1-817-595-1664 Toll-Free in US: 1-888-54-BIBLE E-mail:

info@wbtc.com WBTC's web site – World Bible Translation Center's web site: http://www.wbtc.org

2013-11-06

PDF generated using Haiola and XeLaTeX on 22 Feb 2024 from source files dated 31 Aug 2023
09deca8e-5efc-5b2f-904e-6ee63775e7ea